315684

Reg. No. 1118 దినపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Monday, 19-7-43 No. 91

కటేనియా వైపు బ్రిటిష్ పురోగమనం

సిసిలీనుండి శత్రుసైనిక కేంద్రస్థానం మార్పు

టునిస్‌లో ఫ్రెంచి సేనల ప్రవేశం



ఆంధ్రరాష్ట్రాదాయవ్యయాలు తయారగుటకు ఆటంకము

ప్రభుత్వంవారికి కాగితము కరవయ్యెనట!

ఏలూరు పౌరసభలో సర్ విజయాగారి యుపన్యాసము

(మా స్వయంవిలేఖరి)

ఏలూరు, జూలై 16:—

ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రావకరమువిషయమై మద్రాసుగవర్నరుగారితో యిరువరలో రెండుపర్యాయములు ప్రస్తావించితిని. రాష్ట్రావశ్యకతను గూర్చి వారు తమ సానుభూతిని జెప్పిరి. గాని రాయలసీమ ప్రజలు కోస్తా జిల్లాలవారితో కలసిరాచ్చగించుట లేదే ప్రత్యేకరాష్ట్రమెట్లు ఏర్పడగలదని వారనిరి. మే మందరమూ ఒకకుటుంబములోని సోదరులము, మేము వారి సేవను గాకపోయిన లేపు సమాధానపర్చుకొనగలమని బదులు పల్కితిని.

గత పర్యాయము వారిని కలసికొనినపుడు మద్రాసురాజధాని ఆదాయవ్యయములలో నుండి, తెలుగుజిల్లాల ఆదాయవ్యయములను ప్రత్యేకముగా లెక్కలు చేయించి యిప్పించవలెనని గవర్నరుగారిని కోరగా వారంగీకరించి, అటులే క్రింది అధికారులకు ఉత్తరవు లిత్తు మనిరి. సంతోషముతో, అట్టి లెక్కలకొరకు కాచుకు నూనిరి. ఒకనెల, 2 నెలలు, 5 నెలలు గడచినవరకు జవాబు రాలేదు. చివరకు సెక్రటేరియటు నుండి, ప్రస్తుతయుద్ధసమయములో కాగితములకు విపరీతముగా నున్నదిగనా, ఆంధ్రజిల్లాల ఆదాయవ్యయములు ప్రత్యేకముగా తయారుచేయుటకు వీలుపడలేదని జవాబు వచ్చినది. ఒక ప్రక్క గవర్నరుగారి సానుభూతి, మరొకవంక సెక్రటేరియటువారి జవాబు. దీని అంతరార్థము మీకే తెలిసికొనుడు. మన లెక్కలు తయారు చేయుటకు యిదొక ఆటంకము లేదియూ లేక కాగితములకరువు ఆటంకమయ్యెనట!!

ఇటి పాయంకాలము ఏలూరు హిందూయువజనసంఘమునందు, శ్రీ దివాను బహదూరు సూటే గంగరాజుజమీందారుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభయందు, రాయలసీమ తెలుగువారందరి నిధి వసూలుచేయుటకు ఈ విజ్ఞాపనతయా సంచారముచేసి ఇట కరుదెంచిన, ఆంధ్ర మహాసభాధ్యక్షులు, సర్ విజయానంద గజపతిగారు వక్తృత్వంచేయగా పైన తెల్పిన విషయములు నడిచినవి.

ఆంధ్రదేశద్రోహులగు రష్యనుల ఉరిశిక్ష

జర్మనులతో చేరి పౌరులను చంపినందుకు

మాస్కో, జూలై 18:—

రష్యాలో క్రాస్నోడారు జర్మనులచేతిలో నున్నప్పుడు జర్మను రహస్యపోలీసుదళమును గెస్టాపోకు సహాయపడి రష్యను పౌరజనములు వధించుపాతకములో పాల్గొన్న ఎనిమిదిమందిని రష్యనులను క్రాస్నోడారు పబ్లిక్ స్క్వేర్‌లో బహిరంగంగా ఉరితీసిరి. ఎనిమిదిమందిలో ఒక ఆడదికూడ ఉండెను. క్రాస్నోడారు రిప్పుడు రష్యను ఆధీనమునందున్నది. మరి ముగ్గురు రష్యనులకు 20 ఏళ్ల కఠిన శిక్ష విధింపబడినది. వీరందరి పైనే రాబోవు ఇతర విచారణజరిగెను. పట్టణములో కనుగొనిన 626 రష్యను స్మృతశరీరముల పరిశీలించగా వారు శార్పనా హైడ్రోసైనిక్ విషప్రయోగము వల్ల మృతిపొందిరనియు తిక్కినవారు కుపాకి నుండ్లకు ఎరయైరనియు విదితమైంది. కొన్ని శవములు స్త్రీలవి. చేతిలోని పసిబిడ్డలతో సహా వారు మరణించిరి.

ఇటలీకి ఇది అగ్నిపరీక్ష

ఫాసిస్టుపార్టీ కార్యదర్శి ప్రబోధం

లండను, జూలై 18:—

ఇటలీలోని ఫాసిస్టుపార్టీ కార్యదర్శి యగు కౌంట్ స్కోర్జా గారు ఆదివారం రాత్రి రోమునగరంలోని రేడియోద్వారా ఇటలీప్రజల నుద్దేశించి ఇట్లు జెప్పెను:—

"శత్రువును ఎదిరించండి! ఎదిరించండి! ఎదిరించండి! ఈ పని ఇటలీ ప్రజలు చేయు తేళబోతే, ఇటలీ ప్రజల పేరు ప్రఖ్యాతులు వ్యర్థమగును. మనస్థితి దారుణమైన దశలో నే ఉంది. ఆ విషయం ఒప్పుకోవలెను. శత్రువులు కొట్టేదెబ్బలను తినవలసినదని స్థిరపడిన స్థితి వాటిలు దెబ్బకుదెబ్బ తినగా కొట్టాలి. దాడికి ఎదురుదాడి చెయ్యాలి. వారుచేసిన విధ్వంసమునకు ప్రతివిధ్వంసం మనం చెయ్యాలి. ఇటాలియను ప్రజలలో ఎవరైనా ఆ విధంగా శత్రువును ఎదిరించని యెడల అట్టివారికి తీవ్రమైన దండనలు విధింపబడును. ఇటలీ దేశచరిత్రలో ఇదివర కెన్నడును, ఇటువంటి ప్రమాదావస్థలోనికి ఇటలీ ఎన్నడూ రాలేదు. ప్రపంచంలోని కెల్లను హర్షమైన అత్యంత భాగ్యవంతమైన రెండు పెద్దసామ్రాజ్యములు కాలూరు నేలలు ఇటలీవాడకు దండెత్తి ఇటలీ ప్రభుత్వమును నాశనముచేయ ప్రయత్నించుచున్నవి. ఇటలీదేశం నేడు చాలా కఠినమైన ఘోరయుద్ధం చేయవలసియున్నది తమ ప్రాణాలను అర్పించి సకలసాధనోపాయాలను ప్రయోగించి ఇటలీ ప్రజలు తమ దేశమును రక్షించుకొనవలసిన సమయం వచ్చింది.

అమెరికా సం॥ రా॥ సైనిక నష్టములు

మొత్తం 93 వేలు

వాషింగటను, జూలై 18:—

7-12-41 తేదీనుండి ఇంతవరకు అమెరికా సంయుక్త రాష్ట్రములకు కలిగిన మొత్తము సైనికనష్టము 93, 194 మాత్రమే. ఈ మొత్తంలో మరణించిన సైనికులు 17,362 మంది కలరు. గాయపడినవారు 22,460 మంది కలరు. కన్పించకుండా అదృశ్యులైనవారు 31,322 మంది శత్రువులకు ఖైదీలుగా చిక్కినవారు 22,050 మంది కలరు.

మెట్టసైన్యంలో జనవష్టం 68,020 మాత్రమే ఇందులో ఫిలిప్పయిన్సువారు లక్ష 12,500 మంది సైనికులు కూడా చేరియున్నారు.

నౌకాదళనష్టం 7,144 మంది.

జపానువారి హింసలు

లండను, జూలై 18:—

రోమను కాథలిక్కు క్రయిస్తవుల జనద్దుమపీడనముగల రోమునగరంలోని వాటికానునుండి రేడియోలో ఇట్లు చెప్పబడెను: ఫ్రాన్సులోని ప్యారిసునగరంలో ఉన్న ఒక బిషపుగారు క్రయిస్తవ పాదిరీసంఘమునకు యీ క్రిందిరీతిగా వార్త తెలియపర్చెను.

తాయిలాండులోని క్రయిస్తవులు చాలా హింసింపబడుచున్నారు. కొన్ని ప్రాంతాలలో కాథలిక్కు క్రయిస్తవులు ఎటువంటి ప్రయోజనములకొరకైనను సమావేశము కారాదని నిషేధింపబడెను.

భారత స్వాతంత్ర్యం ఎన్నటికి?

హాలిఫాక్సుప్రభువు సూచన

బొయిస్, జూలై 18:—

నేడు పరస్పర విరుద్ధాభిప్రాయములు గలిగి ఒకరితో నొకరు కలిసి రాకున్న వివిధ పక్షములలో స్థిరమగు ప్రభుత్వ సంస్థాపనను గురించి ఏకాభిప్రాయము కుదిరిన వెంటనే భారతదేశము స్వాతంత్ర్య మకరధనంచగలదని అమెరికాకు బ్రిటిషు రాయబారియైన హాలిఫాక్సుప్రభువు గారు చెప్పిరి.

భారతసమస్యలు

బ్రిటిష్ లిబరల్ పార్టీ తోడ్పాటు

లండను, జూలై 17:—

లండనులోవున్న యిండియా లీగువారు యీవారాలరాత్రి లండనులో బ్రిటిషు మితవాద పక్షంవారిని మాత్రమే ఆహ్వానించి వకసభను జరిపారు. ఆ సభలో పార్లమెంటు సభ్యుడు క్లెమెంటు డేవిసుగారు మొదలైనవారు మాట్లాడారు. బ్రిటిషు లిబరలుపార్టీవారు కూడా భారతస్వాతంత్ర్యమను బలపరచవలెను. బ్రిటనులోవున్న లిబరలు పార్టీవారి అన్ని సంఘాలను యీరీతిగా యిండియను లీగువారు కోరవలెను. 1 ఇండియాలో రాజకీయ ఖైదీల నందరిని వెంటనే వదలవలెను. 2 పత్రికలవారున్ను బ్రిటిషు బ్రాడుకాస్టింగు కార్పొరేషను వారున్ను యిండియాకు సంబంధించిన సమాచారములను యింతా చాలా హెచ్చుగా బ్రిటను దేశీయులకు తెలియజేస్తూ వుండవలెను. ఈ రెండు విషయములను బ్రిటనుదేశమునందంతటను లిబరలుపార్టీవారందరున్ను మిక్కిలి పట్టుదలతో కోరవలెను, అని డేవిసుగారు చెప్పారు.

ఫ్రాన్సునుండి జర్మను సేనల నిర్గమనసన్నాహాలు

పదిగంటలలోగా వెడలిపోవుటకు ఏర్పాట్లు

స్టాకహోం, జూలై 17:—

స్వీడెనులోని స్టాకహోం నగరమందున్న ఆఫ్టెను బ్లాడెంను పత్రికకు స్విజర్లాండులోని బ్రిన్నె నగరమందున్నె విలేకరి యిట్లు వ్రాసెను:—

ఫ్రాన్సు పరిక్రమ ప్రాంతంలో ఉన్న జర్మను సేనలన్నియు 10 గంటల వ్యవధిలో అచటినుండి ఖాళీచేసి వెళ్లిపోవలెనంటే ఏవిధంగా సాధనమునకో ఒకట్లాను తయారు చేయవలసినదని ఫ్రెంచి వైశ్యే అధికారులకు జర్మనులు ఉత్తరవు జారీచేసిరి.

ఎంపిడాకిల్సు అమెరికను స్వాధీనమైనది

లండను, జూలై 18:—

సిసిలీలోనుండి యుద్ధము నడిపించుచున్న శత్రువైనిక కేంద్రస్థానము ఇప్పటివచ్చటి నుండి ఇటలీ దక్షిణఅగ్రమగు రెగ్గియోకు మారినట్లు స్వీడెనుదేశపుపత్రిక ఒకవార్త ప్రకటించెను. సిసిలీలో శత్రువుకు పట్టిన గురవస్థకు ఇది నిదర్శనము.

కటేనియా వంకకు బ్రిటిషు పురోగమనం

సిసిలీ తూర్పుకోస్తాలో అట్టను బ్రిటిషు సైన్యము ఒక నదినిదాటి సమస్థలముమీదుగ కటేనియాను సమీపించెను. కటేనియా పట్టణమునకు రక్షణగానున్న ముఖ్యస్థలములను పట్టివేసెను. పట్టణ రక్షణకై బాటుపడుచున్న శత్రుసేనలు విపరీతనష్టము నకు లోనగుచున్నట్లు మిత్రమండలి ప్రకటన వెలువరచెను.

జర్మను ఆకాశభటులు

ఇక్కడ బ్రిటిషు పురోగమనమును నిలువరించుటకుగాను జర్మనులు విమానాల మీద పైనికులను తీసికొనివచ్చి ఆకాశగాములద్వారా క్రిందకు దింపిరి కాని వారి వల్ల ఏమియు చేతకాలేదు. చేతకాక జనకకు లగ్గి బ్రిటిషువారిని 15 మైళ్లు వెనుకకు రానిచ్చిరి. అప్పుడే విజ్ఞానీ ఫ్రాంకోఫర్టులను శత్రువు పోగొట్టుకొనెను. ఇప్పుడు కటేనియాపట్టణమునకే చేటుమూడుచున్నది.

బ్రిటిషు ఆకాశభటుల ఘనకార్యం

బ్రిటిషు ఆకాశభటులు ఈరీతిగా ప్రవర్తించలేదు. ఒక వంతెనమీద దింపబడినపుడు వారు బ్రిటిషుసేన సహాయమునకు వచ్చువరకు స్థిమితముగా పోరుసలిపిరి.

క్రొత్త జర్మనుసేనరాక

వంతెనపై యుద్ధము జరుగుచుండగా అత్యవధిని ఉపయోగించుకొని జర్మనుల క్రొత్తసేనలను కటేనియా ప్రదేశమునకు రప్పించుకొనిరి. బ్రిటిషుసేన ఆకాశభటులకు సహాయపడుటకై వచ్చునపుడు మూడు గంటలు ఆలస్యమగుటవల్ల క్రొత్త జర్మనుసేనలు నీరీతిగా వచ్చుటకు అవకాశ మేర్పడెను ఈ వంతెన లెంటినికి కటేనియాకు మధ్యనున్న వంతెన.

జర్మనుల తీవ్రప్రతిఘటన

ఇటాలియనులను పారద్రోలుట సులభముగానే యున్నది. కాని జర్మనులు మాత్రము చాలా పట్టుదలతో అడుగడుగున అడ్డుపడుచున్నారు. కటేనియా పట్టణముయొక్క అపార ప్రాముఖ్యమే ఇందుకు కారణము. కాని మాంట్గామరీగారి అష్టను బ్రిటిషు సైన్యము మాత్రము తాను ఖైదీలుగా పట్టుకొనుశత్రుసైనికులసంఖ్యను హెచ్చించుకొనుచు నిరంతరశ్రమగా నుంగుకు నడచుచున్నది. కటేనియా పతనమాసన్నమైనదని నిర్ధారణగా చెప్పవచ్చును. పట్టణ రక్షణకు పదరకాశమున్నప్పటికి మిత్రసేన బలీయముగా నున్నది. శత్రువుకి ప్రదేశమున విమర్శదశ తటస్థమైనది.

ఈ పట్టణము నేడోరేపో పడిపోవునని రుమరాకో రేడియో తెలిపెను. ఒక ఇటాలియను డివిజనుసేనాని ఖైదీగా పట్టుపడెను. తమ యుద్ధనావలనుండియు తమ సేనలన్నిటినుండియు ప్రేలిన గుండ్లవర్షపలచేతనే ఎట్నాపొండద్వార కటేనియా వంకకు పురోగమనమునకు బ్రిటిషుటాంకు దళములు మార్గ మేర్పరచుకొనెను. ఇక్కడి జర్మనులు తమ సేనను మరల మూడదిసికొనుటకు చేసిన ప్రయత్నమెక్కువ ఫలవంతము కాలేదు.

బ్రిటిషు యుద్ధనావల తోడ్పాటు

ఆగస్టులో నున్న బ్రిటిషు యుద్ధనావలు కటేనియా వంకకు తరలిపోవు బ్రిటిషుసైన్యమునకు చేయుచున్న సహాయ మంత అంత కాదు. ఈ యుద్ధనావలలో కొన్ని క్రూయిజర్లు, కొన్నిడిస్ట్రాయర్లు.

మెస్సినాకు 70 మైళ్ల దూరము

సిసిలీ ఈశాన్యాగ్రమున ఇటలీకి అతి సమీపమున అనగా మూడు నాలుగు మైళ్ల

(4 వ పేజీ చూడుడు)

హిందూ ముసల్మానులు ఒడంబడిక సాధ్యము

సింధుహిందూమంత్రి సఖ్యతా ప్రయత్నములు

కరాచీ, జూలై 17:—

లీగు - సభ ఒడంబడికై జిన్నాతో సంభాషణలు ప్రారంభించినట్టియు, సర్కారుగారిని కలసికొనుటకు రా బోవు వారమున బొంబాయి వెళుచున్నట్టి ఆరోగ్యశాఖమంత్రి డా॥ హేమన్‌దాసు వాధ్వాని గారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:

హిందూసభకును, ముస్లిమ్‌లీగుకు ఒడంబడిక జరుగవలెననియు, సదరు ఒడంబడిక ఆచరణీయమగునటనియు, నేను దృఢముగా నమ్ముచున్నాను. ఈ ప్రాంతిపక్షపై నేను పనిచేయ బోవుచున్నాను. హిందూ దేశములో సంపూర్ణమగు శాంతి యేర్పడుటయే హిందూముసల్మానీయ సఖ్యతయొక్క ఉద్దేశ్యము. ఈశాంతి యెప్పుడేర్పడునో అప్పుడు హిందూ మహమ్మదీయ సఖ్యతయేర్పడినట్లు యెంచవచ్చును. భారతదేశములో నిజమైన శాంతియేర్పడినట్టియు, స్థిరమైనట్టియు శాంతి యేర్పడవలసినచో రెండు మార్గములు కలవు. హిందువులకును, మహమ్మదీయులకును కలసి ఒక్క సంస్థయైనా వుండవలెను. లేదా, వేరు వేరు సంస్థలైనా వుండవలెను. వేరు వేరు సంస్థలున్నచో హిందూసంస్థ హిందువుల అభిప్రాయమును, మహమ్మదీయ సంస్థ మహమ్మదీయుల అభిప్రాయమును ప్రకటించునని చెప్పవచ్చును. అప్పుడు రెండూ కలసి భారతదేశాభిప్రాయమునంతటిని ప్రకటించును.

కాంగ్రెసువారి తప్పు త్రోవ

కాంగ్రెసువారు మొదటి మార్గము నవలంబించిరి. కాంగ్రెసువారి పద్ధతి విజయవంతమగునా? ఎన్నటికైనా వారు హిందువులను మహమ్మదీయులను ఒక్క సంస్థలోనికి తీసికొనిరాగలుగుదురా? లీగు తీవ్రయత్నపూర్వకము ఈ పని సాధ్యమగుట కవకాశము లున్నట్లు కనబడెను. కాని యికముందు హిందువులయొక్కయు, మహమ్మదీయులయొక్కయు అభిప్రాయమును కాంగ్రెసు ప్రకటింపజాలలిస్థితి యేర్పడినది. కనుక రెండవమార్గమే మనకు తారకము. ప్రస్తుతస్థితిగతులలో హిందువులను, మహమ్మదీయులను తంతమ సంస్థలలో చేరవలెను. ఇది సాధ్యమగునో దేశములో శాంతి యేర్పడుటకవకాశము చూపుమేరలో నుండును. దీనితోబాటు రాజ్యాంగ ప్రతిష్టంభనమునుండి పరిష్కారమును.

ఇప్పుడేర్పడిన అవష్టంభనమునకును, హిందూ మహమ్మదీయ విభేదములకును నిజమైన కారణములను పరిశీలించి చూచుచో ఈ విభేదములకును, అవష్టంభనమునకును కాంగ్రెసువారి విపరీతప్రవర్తనయే కారణమని స్పష్టము కాగలదు. కాంగ్రెసువారు మహమ్మదీయుల అభిప్రాయమును ప్రకటింపనప్పుడు లీగు నిరంతరముగా చాటుచునే యుండును. కాంగ్రెసు హిందువుల అభిప్రాయమునుగాని, మహమ్మదీయుల యభిప్రాయమునుగాని ప్రకటింపదని బ్రిటిషుప్రభుత్వము చెప్పవచ్చును. హిందువులు తమ సంస్థలోను మహమ్మదీయులు తమసంస్థలోను చేరి, సమష్టిగా తాము భారతదేశమునకిటి అభిప్రాయమును ప్రకటించుచున్నామని చెప్పుచో కాదని యెవ్వరనగలరు? కాంగ్రెసువారు వలంబించుచున్న ఈ చింత పద్ధతి అమలులో నున్నంతవరకు, లేదా కాంగ్రెసువారి తప్పుత్రోవని పరిశీలించు పరిష్కారము కనుగొనబడువరకు హిందూముహమ్మదీయ విభేదములు, వానితోబాటు రాజ్యాంగ ప్రతిష్టంభనము యథాప్రకారముగా నుండును. కనుక నే వలంబించుచున్న పద్ధతి సరియైనదని నమ్ముచున్నాను. సభ-లీగు ఒడంబడిక అను పేరుపై వారు మోజు లేదు. హిందూ-ముస్లిమ్ ఒడంబడికయని దానిని పిలువవచ్చును. కాంగ్రెసు - లీగు మాత్రము లిప్పవేయు. స్థితిగతుల కనుగుణ్యంగా చక్కటి సంధానములు

బొంబాయి పెద్దలలో ప్రధానులు డా॥ హేమన్‌దాసుగారు జిన్నాగారితో మరియొకసారి మాటలాడెదరు. బొంబాయిలో సర్కారు, జిన్నాగారలకు మధ్య వేళకు కలిగింప అను ప్రయత్నమగును.

రాష్ట్రాలలో లీగు ప్రభుత్వాలేర్పడవలెను

శ్రీ ప్రకాశగారి సూచనలు

కాశీ, జూలై 18:—

శ్రీ ప్రకాశ్ ఎం. ఎల్. ఏ, గారు భారతదేశము లను స్పష్టపరుపవలసిన అవశ్యకతను, దేశములో నేర్పడిన నిరాశ ఉదాసీనభావము, జైలమ్యను లొలగించుటకు నిర్గమనములు గావింపవలసిన ఆవశ్యకతను, కాంగ్రెసువారు స్థితిగతులను పునర్విచారించు నవకాశ మొసంగుటకై కాంగ్రెసు నాయకులను జెరసాలలనుండి విడుదల చేయవలసిన ఆవశ్యకతను ఈ వ్యాసములో ఆధారపడ స్పష్టపరచుచున్నాడు. వారు కులు జెరసాలలలో నున్నంతకాలము దేశములో నిజమైన శాంతియుండదని చెప్పుచున్నాడు. మతకలహములవల్ల పాంథుల్, అర్థిక జీవనమునకు కలుగుచున్న ప్రతిబంధకములను వివరించి, ఈ స్థితిని అపుచేయవలెనని కోరుచున్నాడు.

లీగు ప్రభుత్వములు

లీగువారితోడ్పాటుతో కేంద్రమందును రాష్ట్రములయందును లీగుప్రభుత్వము లేర్పడవలెను. ఇట్లు జరుగుచో భారతదేశమును విభజింపవలెనను ప్రసంగము తాత్కాలికముగా ఆగును. మహమ్మదీయులకోర్కె అనగా సంపూర్ణాధికారముతో ప్రభుత్వమును నిర్వహింపవలెనని మహమ్మదీయులు కోరుచున్న కోర్కెనూడ సిద్ధించును. ఈ ప్రభుత్వములకు బ్రిటిషుప్రభుత్వము ప్రతికూలముగా నుండదని యిటీవల జరిగిన సంఘటనలవలన స్పష్టమగుచున్నది. ఇట్టిప్రభుత్వములు కాంగ్రెసువారిని విడనాడినే స్థితిగతులను వారు పునర్విచారించుకొను అవకాశమొసంగునని తలపవచ్చును. రెండవ పాలలో నున్నట్టియు, రెండవ పాలు నున్నట్టియు కాంగ్రెసువారుల యభిప్రాయ మిదియేయనుటచే, వారికి మనశ్శాంతి, ధైర్యతకలుగును. హిందువులు అంతములేని రాజకీయ వివాదములను కట్టిపెట్టి, అంతర్ముఖులై, స్వసంఘ సంస్కారణకు పూనుకొను అవకాశమొసంగును. ఉద్యోగములలో నున్న హిందువులకు యిప్పుడున్న అవకాశములు నుండుగూడ నుండును. కనుక భారతదేశ పండితులు ముస్లిమ్‌లీగు ప్రభుత్వము, లేర్పడుచో స్థితిగతులు కొంతవరకు చక్కబడును. ఇట్టి ప్రభుత్వములు నేర్పడుచు పట్టునగా, అవులు చేయబడ్డమును కాంగ్రెసువారులు అడ్డుతగులరని లీగువారికి వాగ్దానము చేయవలెను. కాంగ్రెసు తరువాత లీగు పెద్దపార్టీ యగుటచే, యిట్టి ప్రభుత్వములు నేర్పడుచుట శాస్త్రీయముగూడ నగును. ముస్లిమ్‌లీగువారి శేవలను మక్కరుయే యనుకొనుడు. ఐనను, తమకంటె పెద్దపార్టీ లేవ్వడు ప్రభుత్వ మేర్పడ మహమ్మదీయులు ప్రజాముగా లీగుపార్టీ కుండును. కాంగ్రెసువారికి శాసనసభలలో సభ్యత్వస్థానము లుండవలెను. కాని వారు సభలకువెళ్లి పనిచేయరాదు. ఈ సూచనలు అందరికిని అంగీకారముగా నుండునని ఆశించుచున్నాము అని శ్రీ ప్రకాశగారు వ్రాయుచున్నారు.

ఒడంబడికయను ఇరు మాత్రము లిప్పవేయు. స్థితిగతుల కనుగుణ్యంగా చక్కటి సంధానములు

మార్షల్స్

కూపర్ — హిందూస్తాన్

హారిజాంటల్ 4 స్ట్రోక్ క్రూడ్‌ఆయిల్ ఇంజనులు

కోల్డు స్టార్టింగు

- ఇండియాలో తయారుచేయబడిన మొదటి తరగతి ఇంజను.
- ఇండియా స్థితిగతుల కనుగుణ్యంగా తయారుచేయబడినది.
- విడిసామానులు యెప్పుడూ దొరకును.

వెంటనే స్టాకునుండి సప్లయి చేయబడును.

మార్షల్స్ సన్సు అండ్ కో (ఇండియా) లిమిటెడ్.

మార్షల్స్ బిల్డింగు, :: మద్రాసు

కావలెను

అనంతపురం మునిసిపాలిటీ

బిల్ కలెక్టర్లు కు. 19-2/2 25-1/2- [illegible] లు తీసుకొనుచున్నవి కావలెను. రు. 200 లు పగడు సెక్యూరిటీ చెల్లించవలెను. రు. 1000/-లకు స్వంత హామీ యివ్వకలెను. ఉద్యోగాలు ఖాయం.

కమీషనరు.

ప్రకటన

మావద్ద దేవరపల్లి లక్ష్మయ్యగారి కుమారుడు అప్పారావు చాలా రోజుల నుంచి సుమారుగా వుండెను. అతనిని 9-7-48 తేదీ లగాయతు మా ఆఫీసులోనుంచి తొలగించినాము. గనుక జనులకు గాను అతనికి యే విధమయిన సొమ్ములు, యేవిధమయిన చేరములుగాని యివ్వకూడదు. ఇందుకు వ్యతిరేకముగా జరిగించినవారు నష్టపోవుదురని యిందుమూలముగా తెలియజేయడమయినది.

ఏలూరు, 9-7-48. } కొత్తపాసు శీతారామయ్య, మల్చెంటు.

పెండరు

కర్నూలు జిల్లాబోర్డుకు, అచ్చుపని కంట్రాక్టుకు గాను 1 సంవత్సరమునకు పెండరులను, 1948 వ సంవత్సరము ఆగస్టు నెల 3 వ తారీకు సాయంత్రము 3 గంటల వరకు తీసుకోవడమవును. పెండరు నిబంధనల కొరకు యీక్రింద సంతకము చేసి యుండువారికి, 5 రూపాయల రుసుము పంపి అడ్జిని పెట్టుకొన్న విషయములో అవి పంపడమవును. ఆ తారీకుఅయిన తరువాత ముట్టిన పెండరులు అంగీకరింపబడవు.

(సం) బి. పి. శేషారెడ్డి,
ప్రెసిడెంటు, డిస్ట్రిక్టుబోర్డు, కర్నూలు

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
ఎం. పి. నెం. 1118 ఆఫ్ 1942

పిటీషనర్లు:-ఎలిషియన్ కంపెనీ, లిమిటెడ్.
రెస్పాండెంట్లు:-మహమ్మద్ యూసఫ్ షెరీఫ్, మహమ్మద్ అబ్దుల్ షెరీఫ్.

రెస్పాండెంట్లకు ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, పిటీషనర్లు ఫౌర్మాపాపకీస్ గా దావాచేయుటకు అనుమతింపలసినదిగా పెట్టిన దరఖాస్తు విచారణగురించి యెదుట విచారణకు 21-7-48 తేదీకి వాయిదా వేయబడినది.

రామానుజం అండ్ వెంకటశేషయ్య,
పిటీషనర్ల తరఫు అడ్వొకేట్లు.

ఇందుమూలముగా మెసర్సు ఫేమస్ సినిమా థియేటర్ వారు తమ ఖాతాదారులకు తెలియజేయునదేమనగా, తాము ఫిల్ముల ప్రొజెక్షిం పనులను యథాప్రకారముగా నిర్వహించ గల్గియున్నారు. అగ్నిప్రమాదమువలన పని తాత్కాలికముగా నిలిచిపోవుటచేత కలిగిన ఇబ్బందికి ఎంతయు చింతిల్లుచున్నారు.

మీరాజ్ అలీ హకీం,
ప్రొప్రయిటరు,
ఫేమస్ సినిమా థియేటరీ, బొంబాయి.

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 1048 ఆఫ్ 1943.

వాది:—డి. వి. ఎస్. గుప్త.
ప్రతివాదులు:— పి. పాలంకయ్య పాలబ్లు పదారావరావు.

ఇందువలన ప్రతివాదులకు తెలియజేయునదేమనగా 107-3-7 లు బిర్యాలద్వారా రాబట్టుకొనుటకు వాదిచేసిన పై దావా 21-7-48 తేదీకి 2 వ జడ్జిగారి యెదుట విచారణకు వాయిదా వేయబడినది.

మద్రాసు, 15-7-48. } సి. వాసుదేవన్, వాదితరఫు అడ్వొకేటు.

ఏలంనోటీసు

విజయనగరం యస్టేటు యిలాకా, విజయనగరం బి. రాజాలోని ఈ దిగువ నోటు కాబడిన గ్రామములలోని బంజర్లు సాగు హక్కు నజరానాకు 26-7-48 తేదీని పిఠాపురంలో బంగళాలో బహిరంగముగ యేలం వేయబడును.

1. రొంపెల్లివల్స దస్తా 6.11; 14.87 యకరములు పెట్టుమొత్తం. 8 29 లు పల్లమున్ను.
2. చత్తి తాండేతు దస్తా 178.174 సంబ్లు యా. 19.27 లు పెట్టు.
3. జానుపేరుపురం దస్తా 1,2,5,6,8,9 సంబ్లలో [illegible] 110.00 యకరముల పెట్టు.

[illegible] గాని, [illegible] కలెక్టరు వారి గాని ప్రాయకలేదు.

(సం) కె. ఎస్. అనంతరామన్,
ఎస్టేటు కలెక్టరు.

గంటలపంచాంగం

స్వభాను నం॥ ఆషాఢ బ॥ తృతీయ
1943 సం॥ జూలై 20 మంగళవారం

మం॥ సూ ఉ 12-19 ధని ఉ 7-55 శత శే 6-22 వర్జ్యం మ 2-39 ల 4-9 కు.

బు॥ చవితి జూలై 21 బుధవారం

బు॥ న ఉ 10-3 పూ॥ భా శే 5-0 వర్జ్యం ఉ 12-24 ల 1-51 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ జ్యేష్ఠ బ॥ ద్వితీయ
సోమవారము

అధికార దుర్వినియోగం

ఆహారధాన్యాలస్థితి ఈ రాష్ట్రములో క్లిష్టంగా వుందని, అధికారులందరూ అంగీకరిస్తూనే వున్నారు. దీనికి, సప్లయిలు సమృద్ధిగా లేకపోవటం కొంతవరకు కారణమైనా, వర్తకులలోనూ రైతులలోనూ కొందరు అధికలాభాలకొరకు సరకు దాచుకొనుచుండుటవలననూ, ప్రజలలో కూడా ధనవంతులగువారు ఎక్కువ సరకును కొని నిలువచేసుకొనుచుండుటవలననూ, ఈ క్లిష్టస్థితి మరింత వ్యగ్రమగుచున్నదని, ఆరోపించుచు, గవర్నరు మొదలు-తహసీల్దారువరకూ ప్రసంగింపని రోజులేదు. ఉన్నసరకును ప్రజలందరూ సరిసమంగా అందజేసుకోవలెననీ, కలియో గంజియో అందరూ సరిసమంగా అనుభవింపవలెననీ నీతిసూత్రాలను ప్రతిపాదింపని ప్రసంగం లేదు. కాని అధికారులలో కొందరిటీవలగానించుచున్న ఉత్తరువులనుచూస్తే ఈ ధర్మసూత్రములు కేవలం ఇతరులకు దప్పస్వాను ష్ఠానమునకు నుద్దేశింపబడలేదా యని సందేహం కలుగుతుంది.

కర్నూలులో ఇపుడు జరుగుచున్న వ్యవహారములే ఇందుకు నిదర్శనము. ఆపట్టణమునందు ప్రజలు ఆహారధాన్యములు లేక అల్లాడుచున్నారు. ప్రజలకు అధికారులు కార్డులు పంచిపెట్టిరి గాని, వానిని ఆహారధాన్యముల కొట్లకు దీసుకొని వెళ్లినను సరకు లభించుట కష్టముగ నున్నది. ఎంతయో అవస్థపడినను తలకు 1-కి అర్ధరూపాయి చొప్పున బియ్యము దొరకుటయే దుర్లభంగా వుంది. ప్రజలందరు నెలల తరబడిగ ఇటులే ఇక్కట్లు పడుచుండ, కొలది దినములక్రింద, అచటి తహసీల్దారు, పురజనులలో నలుగురికి 1-కి అర్ధరూపాయికి, ప్రభుత్వోద్యోగులు మాత్రము నిశ్చింతగ నెలకు సరిపడు సరకు అంతను తమ గృహముల చేర్చిపెట్టుకొను చర్యలు మరే నాగరిక దేశమందైన సహింపబడునా? ధనికులు సరకును కొని నిలువచేసుకొనుటకును దీనికిని భేదమేమి? ఇది, పరిపాలనాధికారమును స్వలాభముకొరకుపయోగించుకొనుట గాదా. ఇతరులయందిట్టిచర్యలను ఖండించు ప్రభుత్వాధికారులు ఇట్టి ఉత్తరువులనెటుల సమర్థించెదరు. ఇప్పటికే ఆహారపదార్థములు లేక పోవుటచే ప్రజలయందు వ్యాపించుచున్న అసంతృప్తి, ఇట్టి చర్యలచే మరింత తీవ్రమగుటకు పూర్వమే ప్రభుత్వము వారిట్టి పక్షపాత భూయిష్ఠమగు నుత్తరువుల రద్దుచేసి, ప్రజలందరకును ఆహారపదార్థములవిషయమున సరిసమానసౌకర్యముల నెలకొల్పెదరని నమ్మెదము.

కర్నూలుజిల్లా కలెక్టరుగారి పుడు ప్రభుత్వోద్యోగులగు వారి కందరకును, వారి కుటుంబములకు నెలకు కావలసిన బియ్యము నంతను ఒకేసారి విక్రయింపవలసినదని స్థానికకో-ఆపరేటివు స్టోర్సునకు ఉత్తరువు గావించినటుల మా విలేఖరి తెలుపుచున్నాడు. ప్రభుత్వోద్యోగులపై తుషారపాతమునందీయుత్తరువు వెనుకటి తహసీల్దారు చర్యను గూడ మించిపోయినది.

కలెక్టరీ చర్యను సమర్థించుకొనుచు దెలిపిన కారణములు మరింత విచిత్రముగనున్నవి. "ప్రభుత్వోద్యోగ శాఖల కష్టసుఖములనాలోచించి, ఆహారధాన్యములకొను విషయమున వారికొన్ని ప్రత్యేక సదుపాయము లొసగుట అవసరమ"ట. ఈ కష్టసుఖములేవియో మాత్రము అతడు దెలుపలేదు. ఇతరవృత్తులయందున్నప్రజలకంటె, ప్రభుత్వోద్యోగములందున్నవారి కెక్కువ పలుకుబడియుండును. దానిని బట్టి వారు తమకు కావలసిన సరకుల నితరులకంటె సులభముగనే సంపాదించుకొనగలరు. అంతియగాక, ఇతర వృత్తులయందును, ప్రైవేటు ఉద్యోగములందును నుండు ప్రజలు, ప్రతిదినమును ప్రభుత్వోద్యోగుల కంటె దీర్ఘకాలము కష్టించిననే గాని, వారికి దిన భత్యములు ముట్టవు. ప్రభుత్వోద్యోగులు తమకు గావలసిన సరకులను సేవకుల ద్వారా తెప్పించుకొనగలరు, లేక ఇతరుల సహాయమునసంపాదించుకొనగలరు కాని పేదతరగతి ప్రజలయందు స్త్రీలును, పురుషులును, చేతి కందిన ప్రతి బిడ్డయును గూడ, పగలంతయు శ్రమించిననే గాని రోజు గడవదు. కనుక, నిరాలస్యముగను, సులభముగను ఆహారపదార్థములు లభించు సౌకర్యములు - ప్రభుత్వోద్యోగుల కంటె గూడ నీ ప్రజాసామాన్యమునకె అవసరము.

ప్రజలయందు ధనికులకును పేదలకును, బలవంతులకును దుర్బలులకును విచక్షణగా వింపకుండ నిష్పక్షపాతముగ వ్యవహరించుట ప్రభుత్వోద్యోగములందున్నవారి ప్రథమధర్మము. దానిని విస్మరించి తమకును, తమఉద్యోగశాఖలలోని వారికిని మాత్రము ప్రత్యేకసౌకర్యముల కల్పించుకొనుట కీప్రభుత్వాధికారమును వినియోగించుకొనుట కంటె అధికార దుర్వినియోగ ముండునా? ఇట్టి చర్యలను ప్రభుత్వము మాత్ర మెటుల సహించును? ప్రజాపరిపాలనము గల ఆంగ్లదేశమునగాని మరేదేశమున గాని అధికారులు, ప్రజల కొక న్యాయమును తమకు మాత్రం మరియొక న్యాయమును నెలకొల్పుకొనుటను గాంచగలమా. ప్రజలు అర్ధరూపాయి బియ్యము గూడ చిక్కకుండ అల్లాడుచుండ, ప్రభుత్వోద్యోగులు మాత్రము నిశ్చింతగ నెలకు సరిపడు సరకు అంతను తమ గృహముల చేర్చిపెట్టుకొను చర్యలు మరే నాగరిక దేశమందైన సహింపబడునా? ధనికులు సరకును కొని నిలువచేసుకొనుటకును దీనికిని భేదమేమి? ఇది, పరిపాలనాధికారమును స్వలాభముకొరకుపయోగించుకొనుట గాదా. ఇతరులయందిట్టిచర్యలను ఖండించు ప్రభుత్వాధికారులు ఇట్టి ఉత్తరువులనెటుల సమర్థించెదరు. ఇప్పటికే ఆహారపదార్థములు లేక పోవుటచే ప్రజలయందు వ్యాపించుచున్న అసంతృప్తి, ఇట్టి చర్యలచే మరింత తీవ్రమగుటకు పూర్వమే ప్రభుత్వము వారిట్టి పక్షపాత భూయిష్ఠమగు నుత్తరువుల రద్దుచేసి, ప్రజలందరకును ఆహారపదార్థములవిషయమున సరిసమానసౌకర్యముల నెలకొల్పెదరని నమ్మెదము.

మదరాసు రాష్ట్రములో మిశ్రమ మంత్రివర్గము

డా॥ పి. వరదరాజులునాయుడు గారి ప్రయత్నము

మదరాసు, జూలై 18:—

అ. భా. హిందూమహాసభాధ్యక్షుడగు డా॥ పి. వరదరాజులు నాయుడుగారి ప్రకటనము గావించుచున్నారు:—

ఇప్పుడు గవర్నర్ల పాలనము క్రిందనున్న రాష్ట్రములలో కొయలిషను మంత్రివర్గముల నేర్పరుచుటకు నేను గావించుచుండిన ప్రయత్నములు నిశ్చితమగు రూపము దాల్చినవనియు, అన్నిపక్షములవారి ఆమోదము పొందినవనియు తెలుపుట కెంతియు సంతసించుచున్నాను. ఈ సమస్య కార్యవిధానమునకు సంబంధించినంత వరకు ముఖ్య విషయమగుటచే, నిందు విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు చేయు నిర్ణయముపై సమస్యా పరిష్కార మాధారపడియుండును. ఈ రాష్ట్రములో మంత్రివర్గ నిర్మాణమునకై జరిగిన ప్రయత్నములెంత వరకు అభివృద్ధిగాంచినది గవర్నరుకు తెలిపియున్నాము. వివిధ పార్టీల, గ్రూపుల నాయకులందరితోను నేనీ విషయమును చర్చించితిని. రాష్ట్రీయ ముస్లిమ్ లీగు నాయకులతో సమగ్రముగాను, నిష్కపటముగాను సంభాషించుటచే, మహమ్మదీయుల దృక్పథమును నేను బాగుగా తెలిసికొనగలిగితిని. పాకిస్థాను విషయమై యెవరిదోవ వారిదిగానే యుండవలెనని మే మంగీకరించినను, ఈమహా విషమసమయమున దేశప్రజలందరి క్షేమమును కాపాడుట కందరము కలిసి పనిచేయుటకు కొదంబడితిమి. జస్టిస్ పార్టీవారును, భారత క్రైస్తవులును, ఇతర తరగతుల నాయకులును మాప్రయత్నములకు తోడ్పడిరి. హిందూమహాసభయొక్కయు, తత్సభాధ్యక్షుడగు శ్రీ వి. డి. సవర్కారుగారి యొక్కయు తోడ్పాటు నాకు సంపూర్ణముగా కలదు.

ఒకప్రముఖుని ఆక్షేపణ

మంత్రివర్గ నిర్మాణ విషయమున ముస్లిమ్ లీగుతో చేతులు కలుపుటకు నుద్దేశించుచు ఒకనాయకుడు ఆక్షేపించెను. ఇట్టి కొయిలిషనువలన ముస్లిమ్ లీగు బలపడుననియు, కొయిలిషను మంత్రివర్గము అమలులోనున్న కాలములో పాకిస్థానుకు అనుకూలముగా ప్రచారముచేయుమని లీగునాయకులు ఒప్పందము చేసినగాని మహాసభవారు మంత్రివర్గనిర్మాణమునందు లీగుతో చేతులు కలుపరాదని ఆయన చెప్పెను. యావద్భారతజాతి క్షేమమును కును, జాతీయతత్వపోషణకును హిందూసభవారు పాకిస్థానును ప్రతిఘటింప కృతనిశ్చయులైయున్నారు. ఐనను మనప్రజలకును, మనదేశమునకును సేవచేయునిమిత్తమై ఉభయులు కలిసి పనిచేయునావశ్యకత కలిగినప్పుడెల్ల మహమ్మదీయులతో చేతులు కలుప హిందూసభవారి కెట్టి ఆక్షేపణయు నుండరాదు. ఇది హిందూమహాసభ వారి యొక్కయు, తత్సభా నాయకులయొక్కయు అభిప్రాయమైయున్నది.

కేంద్రమున జాతీయప్రభుత్వమునకు తోడ్పడును

రాష్ట్రములలో మిశ్రమ మంత్రివర్గము లేర్పరిచినయెడల త్వరలో ప్రతిష్టంభనము తొలగునటకును, బ్రిటిషు ప్రభుత్వమునకును భారతప్రజలకును సఖ్యభావ మేర్పడుటకును, కేంద్రమున జాతీయప్రభుత్వ మేర్పడుటకును అవకాశం కలుగును. ఇతరపద్ధతుల వల్ల యింత శీఘ్రముగా నీ ఫలితములు చేకూరజాలవు. కనుక, ప్రస్తుత స్థితిగతులలో మిశ్రమ మంత్రివర్గము లత్యవసరమై యున్నవి.

బెంగాలు అసెంబ్లీ

బడ్జెటు తిరిగి ప్రతిపాదింపబడును

కలకత్తా, జూలై 17:—

బెంగాలు అసెంబ్లీసభ నవంబరు మాసంలో సమావేశపరచబడునని చెప్పుకొనుచున్నారు. బెంగాలు గవర్నమెంటువారి బడ్జెటు తిరిగి ఆ శాసనసభ సమావేశంలో ప్రతిపాదింపబడునట.

ఇండియా ఆక్టు 93 వ ప్రకారము గవర్నరు సర్వాధికారం వహించి ప్రభుత్వం సాగించుటవల్ల కొన్ని ఆగంతుక వ్యయములు తటస్థబడి యగును. అట్టివానిని గూర్చి ప్రస్తావించుటకు ఇండియా ఆక్టు ప్రకారం అవకాశంలేదు. కనుక బడ్జెటులోని పద్దులను పేర్కొనుగా విమర్శించుటకు వీలుకలదా యను విషయమై పైరీతిగా సభాధ్యక్షుడు తన అభిప్రాయమునుసంగెను. సభాధ్యక్షుని అభిప్రాయము ఇండియాకార్యదర్శికి నివేదింపబడెను. కనుక, యీలోపమును తొలగించుటకు చట్టమునే అవసరమైన రీతిగా సవరించవలెను. లేదా, పరిస్థితుల కనుగుణంగా తగిన ఏర్పాటులను బెంగాలు గవర్నమెంటువారు చేయవలసియుండునని అసెంబ్లీ సభలోని వివిధపక్షములవారు అనుకొనుచున్నారు.

సిక్కులు పాకిస్తాను అంగీకరింపరు

సరిహద్దురాష్ట్రమంత్రి ప్రకటన

పెషావరు, జూలై 17:—

సరిహద్దురాష్ట్రములు ప్రభుత్వపు పట్టికపర్యన్న కాళాంమంత్రియగు సర్దారు అజితు సింగుగారు బన్నూ పట్టణమునకు విచ్చేసిరి. గత మార్చి 23 తేదీని పశ్చాలు కొందరు గారీవాలా అనే గ్రామంమీదకు కొంగదోపిడిగా దండెత్తివచ్చి 5 మంది హిందువులను యెత్తుకొనిపోయిరి. అప్పుడు వారిని యెదిరించి పోరాడిన హిందువులలో సిక్కులలో 7 మంది మరణించిరి. ఈ విషయమై గారీవాలాగ్రామవాసులు మంత్రియగు సర్దారు అజిత్ సింగుగారికి మొఱ పెట్టుకొనిరి.

అజిత్ సింగుగారు ప్రత్యుత్తర మొసంగుచు ఇట్లుపన్యసించిరి.

ప్రజల మానప్రాణ ధనములను రక్షించుట ప్రభుత్వము యొక్క ప్రథమ కర్తవ్యము కనుక, యీ దోపిడి గాండ్లనుపట్టి బంధించుటకు సమస్త ప్రయత్నములు చేయబడును. ఇకముందు ఇట్టివి జరుగకుండా కట్టుదిట్టములు చేయబడును.

పాకిస్తాను

బన్నూ నగరవాసుల బహిరంగసభలో అజిత్ సింగుగా రిట్లు చెప్పినారు.

ముస్లిం లీగువారు పాకిస్తానును సాధించవలెనని ప్రతిజ్ఞ పట్టియున్నారు. కనుక, భారతదేశము ఏకరాజ్యంగా అవిభాజ్యంగా ఉండునట్లు చేయుటకై సిక్కులు ప్రతిజ్ఞ పట్టియున్నారు. భారతదేశాన్ని విభజించడం సిక్కులు సహింపరు ఇటువంటి వివాదములను తలపెట్టుట కిది సమయంకాదు. నేను పాకిస్తాను సిద్ధాంతమును బలపరచునట్టివాడను కాను. రాజకీయప్రతిష్టంభన తొలగించవలెనని నా సంకల్పం. అందుకొరకై ముస్లింలీగుపక్షమువారితో కలిసి సంకీర్ణమంత్రివర్గము ఏర్పాటు చేయుటకున్ను, అందుకొరకై మాత్రమే వారికి నేను తోడ్పడుటకున్ను అంగీకరించితిని.

బీహారులో మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలు

ముస్లింలీగు నాయకుని ప్రకటన

పాట్నా, జూలై 18:—

బీహారు రాష్ట్రి ముస్లింలీగు ప్రెసిడెంటగు ఖానుబహదూరు యస్. యం. ఇస్మాయిలుగారి రిట్లొక ప్రకటనచేసెను.

బీహారురాష్ట్రంలో ఒక కొత్తమంత్రివర్గమును ముస్లింలీగువారును హిందూమహమ్మదీయేతరపక్షములవారితో కలిసి ఏర్పాటుచేయుటకు అనుమతి ఆమోదించవలసినదని జిన్నాగారిని కోరియుంటిమి.

ముస్లింలీగువారు నిర్ణయించిన ఒడంబడికలో నిమగ్నులగు నెరవేర్పుటకు మహమ్మదీయేతర పక్షములవారు యెంతవరకు తోడ్పడగలరో ఆవివరములను తెలియజేయవలసినదిగా జిన్నాగారు కోరిరి. అందువల్ల క్విట్టాలో నున్న జిన్నాగారివద్ద కొక రాయబారవర్గము పంపబడెను.

శాసనసభలలోని ఇతర పక్షములవారికి శాసనసభలలో యెంత సంఖ్యా బలముకలదో శాసనసభల వెలుపల యెంత సంఖ్యా బలముకలదో వారెంతవరకు ముస్లింలీగువారు నిర్ణయించిన మరతులను నెరవేర్చి అనుపక్షించగలరో జిన్నాగారికి నివేదించి వారిఅనుమతి పొందబడును. క్విట్టానుంచి యీరాయబారవర్గము తిరిగి వచ్చిన తర్వాత బీహారురాష్ట్రి ముస్లింలీగు వర్కింగుకమిటీ సమావేశమై అనంతర కర్తవ్యమును నిర్ణయించును.

సరియైన మంత్రివర్గమును ఏర్పాటుచేయగల పార్టీతాలూకు ప్రతినిధులందరూ హాజరులేని యీసమయంలో యీ క్రొత్తమంత్రివర్గమును ఏర్పాటుచేయుటకై నిజమైన పార్టీబలములు నిర్ణయంకావలెనని కోరేహక్కు ప్రస్తుత శాసనసభ్యవర్గమును రద్దుచేసి కొత్తఎన్నికలను జరిపించవలసినదిగా బీహారు గవర్నరును కోరవలెను. అట్టిచో శాసనసభయందు హిందూ కాంగ్రెసువాదులున్నూ ముస్లింలీగువారును మాత్రమే ఉంటారు.

భారతఅసెంబ్లీ సెషను ప్రారంభం

అధ్యక్షుని ఆగమనం

సిమ్లా, జూలై 18:—

ఈనెల 26 వ తేదీని ఢిల్లీలో భారత అసెంబ్లీ సెషను ప్రారంభ మవుతుంది. అధ్యక్షుడు సర్ అబ్దుల్ రహీంగారు యీనెల 22 వ తేదీన సిమ్లానుంచి ఢిల్లీకి బయలుదేరుతారు.

కోటంరాజు పున్నయ్యగారికి సన్మానపత్రం

బొంబాయి ఆంధ్రమహాసభవారు సమర్పించారు

బొంబాయి, జూలై 18:—

బొంబాయిఆంధ్రమహాసభవారు యీవారి సాయంకాలం తమ సభాభవనంలో కరాచీ "సిందుఅబ్జర్వర్" పత్రికాసంపాదకులైన శ్రీకోటంరాజు పున్నయ్యగారికి సన్మానపత్రమును సమర్పించారు. బొంబయిఆంధ్రమహాసభ అధ్యక్షులైన శ్రీ రవరవరసుహనుమంతరావుగారు సభ్యులకు పున్నయ్యగారితో పరిచయమును కలుగజేశారు. ఈ సభకు మిక్కిలి హెచ్చుమంది ఆంధ్రులు వచ్చారు. ఇప్పుడు పత్రికలలో పనిచేస్తున్న ఆంధ్రులలో పున్నయ్యగారు మిక్కిలిఅధికమైన అనుభవముకలవారు. నేడు సుదరాసులో దినపత్రికగా వెలువడుతూవున్న ఆంధ్రపత్రికను స్వర్గీయ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు మొదట బొంబాయిలో వారపత్రికగా ప్రారంభించారు. పున్నయ్యగారు బొంబాయిలోను మదరాసులోను కూడా పెక్కు సంవత్సరములపాటు ఆంధ్రపత్రిక సంపాదకీయ వర్గములో పనిచేశారు. దాదాపు 1900 నుంచిన్నీ నేటివరకున్ను పున్నయ్యగారు తమ జీవితమును పత్రికాసేవలోనే వినియోగిస్తున్నారు- అని హనుమంతరావుగారు చెప్పారు. మహాసభవారి పక్షమున హనుమంతరావుగారు సన్మానపత్రమును చదివి దానిని మిక్కిలి అందమైన వెండిపెట్టెలోవుంచి పున్నయ్యగారికి సమర్పించారు. పున్నయ్యగారుదాదాపు 20 యేళ్లనుంచి సింధు అబ్జర్వరకు ప్రధానసంపాదకులుగావుండిసింధుదేశానికి చాలా సేవచేస్తున్నారు. వీరు సింధుదేశంలోనే స్థిరపడ్డారు - అని సన్మానపత్రంలో వ్రాశారు.

లక్నో నేమనలు హెరాల్డుపత్రికసంపాదకునున్న పున్నయ్యగారి స్వంతి తమ్ముడున్నూ అయిన కోటంరాజు రామారావు ఆంధ్రదినపత్రికాధిపతి కవలింక శంభుప్రసాదుగార్లు కూడా మహాసభవారి ఆహ్వానమునై అతిథులుగా యీ సభకు వచ్చారు. శ్రీ రామారావు, శంభుప్రసాదుగార్లు సభలో మాట్లాడారు.

తన్ను యీలాగు గౌరవించినందుకు మహాసభవారికి పున్నయ్యగారు కృతజ్ఞతను తెలిపారు. తాను మొట్టమొదట ఆంధ్రపత్రిక కార్యాలయంలోనే చాలా కష్టపడి పనిచేశానన్నీ, ఆ సంవత్సరాలే తన జీవితంలో చాలా ముఖ్యమైనవన్నీ పున్నయ్యగారు చెప్పారు. తాను మొదటినుంచీ నేటివరకున్ను చేసిన చేస్తున్నసేవను పున్నయగారు సంగ్రహంగా వివరించారు.

తరువాత సభవారు వచ్చినవారి కందరికిన్నీ ఉపాహారములతో విందుచేశారు.

సర్ ఉస్మానుగారి ప్రయాణం

మదరాసు, జూలై 19:—

రాజప్రతినిధికార్యసంఘ సభ్యుడైన సర్ మహమదు ఉస్మానుగారు యీవారి పొద్దున్న మదరాసునుంచి గ్రాండ్ట్రంకు ఎక్స్‌ప్రెసులో ఢిల్లీకి బయలుదేరారు.

శ్రీ గడ్డె రంగయ్యనాయుడుగారు

భారతశాసనసభకు చిన్నపురిసుండి కాంగ్రెసు అభ్యర్థిగా యెన్నుకోబడిన శ్రీ గడ్డె రంగయ్యనాయుడుగారు ఈనెల 22 తేదీ గ్రాండ్ట్రంకు ఎక్స్‌ప్రెసులో బయలుదేరి భారత శాసనసభా సమావేశమునకు గాను ఢిల్లీ వెళ్లుచున్నారు.

బొంబాయి తీర్మానము రద్దుచేయు అధికారము

మహాత్మునకు ఒక్కనికిమాత్రమే

బొంబాయి, జూలై 18:—

ఇటీవల చెరసాలలనుంచి వదలబడిన కాంగ్రెసువారు స్త్రీలూ పురుషులూ కలిసి యీవారి బొంబాయిలో వేర ఇష్టాగోష్ఠిగా సభను జరిపారు. ఈసభలో వీరు యీరీతిగా ఒక తీర్మానమును చేశారు. బొంబాయి తీర్మానమును రద్దుచేయడానికి గాంధిమహాత్మునొక్కనికిమాత్రమే అధికారంవుంది. గాంధిమహాత్ముడు భారత కాంగ్రెసు కార్యవర్గసభ్యులతో ఆలోచించి తెరువాతనే దీనిని రద్దుచేయవలెను. ఈ సభవారికి గాంధిమహాత్ముని జాయకత్వమునందు గల విశ్వాసం శిథిలమైనా తగ్గలేదు. కాంగ్రెసు ప్రధానాయకులందరున్నూ చెరసాలలలో వున్న సమయంలో బొంబాయితీర్మానమును రద్దుచేయడానికి యితరపార్టీల నాయకు లెంతమాత్రమున్ను ప్రయత్నించగూడదు. వారాలాగు ప్రయత్నించడం మిక్కిలి అనుచితం"

కాంగ్రెసునుండి ఎమ్. వై. షరీఫ్ రాజీనామా

నాగపూరు, జూలై 18:—

మాజీకాంగ్రెస్ మంత్రియగు ఎమ్. వై. షరీఫ్, ఎమ్. ఎల్. ఏ. కాంగ్రెస్ సభ్యత్వమునకు రాజీనామా నొసంగియున్నాడు.

షరీఫ్‌గారు యిట్లు చెప్పుచున్నారు:— దేశములో ప్రభుత్వము, కాంగ్రెసు అను రెండు రాజకీయపక్షములుమాత్రమే యున్నవని పండిత జవహర్లాల్ నెహ్రూగారు అనుచించిన శ్రేకటన నాకు సమ్మతముగా లేకుండెను. ఈ ప్రకటనవల్ల ముస్లిమ్‌లీగుకు మహమ్మదీయులకు కోపము వచ్చెను. కాంగ్రెసు తమ అభిప్రాయము ప్రకటింపదని మహమ్మదీయులు లీగుద్వారా నన్నేకగార్లు ప్రకటించియుండిరి. రాజీనామా జరిగిన ప్రయత్నములన్నియు విఫలమయ్యెను. కనుక నేను రాజీనామా నివ్వవలెనని నా సహచరులు కోరిరి.

ఇదివరకే రాజీనామా నీయనందుకు షరీఫ్‌గారు కారణములు తెలుపుచు, కాంగ్రెసును వదలిపెట్టి వెళ్లుటవల్ల తాను దేశమునకు యెక్కువ సేవ చేయగలుగునని తలంచుచున్నానని తనమందు కార్యక్రమమునుగాని పరిపక్షములో నైనను చేరు విషయముగాని షరీఫ్‌గారు యేమియు చెప్పలేదు. కాని కాంగ్రెసు నుంచి వెళ్లిపోవుటవల్ల మహాత్ముని యొక్క తనకు గల గౌరవమేమాత్రమ్ తగ్గదని చెప్పుచున్నాడు.

మద్రాసు మహాజనసభ

మదరాసు, జూలై 18:—

శ్రీ సామి వెంకటాచలంచెట్టిగారి అధ్యక్షతన మద్రాసు మహాజనసభ కార్యవర్గసభ అధ్యక్షుని ఇంటిలో జరిగింది. పట్టణంలో కిరోసిన్ పదార్థాల ఇబ్బంది తీర్చుటానికి పట్నాన్ని కొన్నిప్రాంతాలుగా విభజించి పట్టాలు చెయ్యాలని తీర్మానించారు. ఒక రాష్ట్రంలోఉండే రాజకీయపైదీలను ఇంకో రాష్ట్రానికి మార్చుటంలో ఉండే కష్టనిష్ఠురాలను తెలుపుతూ, ప్రతివారివిషయంగాని సానుదాయకంగాగాని ఆలోచించి విడుదల చెయ్యాలనీ, డెటినియ్యూల కుటుంబాలకు ఉదారవిరాళాలివ్వాలనీ ఈ సందర్భంలో గవర్నరువద్దకు డెప్యుటేషను వెళ్లాలని తీర్మానించారు.

తిరుత్తణిలో ఆడికృత్తిక తెప్పోత్సవము

తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ఆడికృత్తిక తెప్పోత్సవము 1948 జూలై నెల 26 తేది మొదలు 30 తేది వరకు 5 రోజులు వైభవముగ జరుగును. జూలై 26 తేదిన కృత్తిక. గి. దొరస్వామినాయుడు,
యెక్సిక్యూటివ్ ఆఫీసర్.

రెక్రూట్ మెంటు

బెంగుళూరు, ఎక్స్ట్రా అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు

1. రాయల్ యిండియన్ నేవి. 2. ఇండియన్ ఆర్మీ.
3. ఇండియన్ ఎయర్ ఫోర్సు.

లలో రెక్రూటుమెంటుకు అభ్యర్థులను సందర్శించి తీసికొనుటకు దిగువ తెలిపిన తేదీలలో ఆయా పోట్ల మకాము చేయుదురు ప్రవేశించినలోపునే మంచి తీతముతో పాటు ఉచితముగా భోజనమునున్నూ నివాసము యివ్వబడును. అభ్యర్థులు సందర్శనమునకు తమతమ విద్యా, తదితర యోగ్యతాపత్రములతో కోజరు కావలెను.

పట్టణములు	సందర్శించు స్థలము	తేదీలు
త్రోణాచలం	ట్రావెలర్సు బంగళా	జూలై 22
నంద్యాల	తాలూకా ఆఫీసు	జూలై 23, 24
మార్కాపురం	ట్రావెలర్సు బంగళా	జూలై 25, 26
ఆదోని	,,	జూలై 27, 28
హుళ్ళేట	,,	జూలై 29, 30

స్వయముగా హాజరు కాలేని అభ్యర్థులు ఉత్తరము ద్వారా వ్రాసికొనవచ్చును :-

అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరు,
కార్నవాలిస్ బారక్సు, బెంగుళూరు.

ఆంధ్రదేశ వార్తలు

తిరుపతి

జూలై 18:—తిరుపతిలోని గవర్నమెంటు ట్రయినింగు (సైయల్ గ్రేడ్) పాఠశాల యెత్తివేయబడినది. అచ్చోట రేణిగుంట మిషన్ హైస్కూల్ నడ్చియున్నది. ఈ ప్రాంతములో నందువారు ట్రయినింగుకు యిష్టపడు చిత్తూరుకి పోవలసినదిగా యున్నది. (స్వ. వి)

తుని

జూలై 14:—యిచట, ఫోపా ఆసుపత్రిలో సుమారు 2 సత్సరములనుండి సబ్ అసిస్టంటు సర్జనుగా పనిచేయుచుండిన శ్రీమతి కె. వి. లింగంగారు రెండురోజుల క్రిందట పెన్నపట్టణమునకు బదలాయింపుఅయి వందున, యీ. పంకజమ్మాళ్ సదరు ఆసుపత్రిలో సబ్ అసిస్టంటు డాక్టరుగా చార్జీ పుచ్చుకున్నారు.

రాజమహేంద్రవరము

జూలై 14.—రాజమండ్రి కోఆపరేటివు సెంట్రలుబ్యాంకు మహాజనసభ, యీ నెల 12 వ తేదీ సాయంకాలము బ్యాంకు భవనములో శ్రీమారిన వరసన్నగారి అధ్యక్షత క్రింద జరిగెను. డైరక్టరుల ఎన్నిక జరిగెను. తిరుపతి డైరక్టరుల సభ జరిగెను. డైరక్టరుల సభలో తిరిగి శ్రీమారిన వరసన్నగారిని అధ్యక్షులుగా యెన్నుకొనిరి. (స్వ. వి.)

హైదరాబాదు

హైదరాబాదు, జూలై 15:—

బియ్యంబస్తాలు దాచివరుకు జర్మానా:—ఉస్మాన్ గంజిలో వర్తకుడుగానున్న అబ్దుల్ కరీం 850 బియ్యంబస్తాలు దాచినందుకు హైదరాబాదు డిప్యూటీ కమిషనరు శ్రీ మహమ్మద్ అబ్దుల్ వాహిద్ గారు రు 500/- జర్మానా విధించిరి. డబ్బు చెల్లించని పక్షమున మూడు నెలల సాదాకైదు విధింపబడెను.

శ్రీశైలం రాజాబాదు

జూలై 14:— ఈ నెల 11 వ తేదీన సాయంత్రం శ్రీకృష్ణాబాబ్ ఫోర్ ఇండియన్ ఎసోసియేషన్‌వారు పెద్దుల్సాహెబు నందు పైణిశళిఖామణి శ్రీ ముసుగు శివానందశాస్త్రిగారి సిద్ధాంతము నేర్పాటు గావించిరి. సంఘఅధ్యక్షులు యస్. యస్. రాఘవన్ గారు శ్రీ శాస్త్రిగారికి కృతజ్ఞతలెల్పుచు వారికి సంఘంతరపున రు 116 రూపాయలు ఇచ్చి బహూకరించిరి. (స్వ. వి.)

రామచంద్రపురము

జూలై 14:— ఈ నెల 11 వ తేదీన శ్రీ బుద్ధవరపు మహాదేవుగారి యింటవారి యధ్యక్షతన కళాభినానులు పౌరులు కొందరు సమావేశమై కళాభివృద్ధికి తగినంత కృషిచేయుటకు వర్ధమాన కళాపరిషత్ అను సౌకసంఘమును స్థాపించిరి.

ఈ పరిషత్తువారు శ్రీ కె. వెంకటరాజు బి. ఎస్. ఎస్. గారి గృహపరిపాలనలో ఈ నెల 24, 25 వ తేదీలయందు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అగ్రాసనాధిపత్యమున సాహిత్యగోష్ఠిసభలు జరిగించుటకు తీర్మానించిరి. (ఒ వి)

విశాఖపట్నం

జూలై 16:—ఈనగరంలోని పెన్నసర్లందరు సమావేశమై "గవర్నమెంట్ పెన్నసర్లు యసోసియేషన్, విశాఖపట్నం" అను పేరుతో ఒక సంఘమును స్థాపించిరి. ఈసంఘమునకు అధ్యక్షులుగా గవర్నమెంటు స్కూలు రిటైర్డు హెడ్ మాస్టరు శ్రీ కె. నరసింహంపంతులుగారును, కార్యదర్శులుగా రిటైర్డు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సి. హెచ్. వి రమణగారును, రిటైర్డు పోలీసు ప్రాసిక్యూటింగు ఇన్‌స్పెక్టరు శ్రీ టి. సూర్యనారాయణ రాజుగారును ఎన్నుకోబడిరి.

ఈ సంఘమువారందరికి "మంచి రకం బియ్యం" సప్లయిచేయుటకు రేషన్ షాపు డీలరలు అక్కడకున్నూ "కరువు భత్యం" ఇచ్చుటకు మదరాసు ప్రభుత్వమువారికిన్నీ సంఘ అధ్యక్షులు విజ్ఞప్తులు వ్రాయుటకు తీర్మానించిరి. (స్వ వి.)

శ్రీకాకుళము

జూలై 12:— శ్రీకాకుళము టవున్ పరిధిలోనున్న 80,40 గ్రామములలోని చేనేత పారిశ్రామికులు విశాఖపట్నము కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారువారి ఆధ్యక్షతన శ్రీకాకుళము మ్యూనిసిపల్ హైస్కూలునందు 10 వ తేదీ సాయంకాలము 7 గంటలకు సమావేశమైరి.

శ్రీకాకుళము చేనేత పారిశ్రామికుల సంఘమును స్థాపించిరి. సుమారు 100, 150 మంది పారిశ్రామికులు సంఘసభ్యులుగా చేరిరి. వీరికి శ్రీకాకుళము సెంట్రలు బ్యాంకు ద్వారా తక్కువగా గడువు పద్దతి చేయుటకును, తయారైన బట్టలకంతకూ బ్యాంకువారే కాని అమ్మించుటకును, అందు వచ్చు లాభములలో నుండి ఖర్చులుపోను శేషించిన ధనమును పారిశ్రామికులకు పంచిపెట్టుటకును పారిశ్రామికులకు ప్రత్యేకముగా కంట్రోలు రేటుకు బియ్యము, చిరుసామాయిలు, పంచదార వగైరాలు అమ్ముటకునూ సభలో నిర్ణయించబడెను. పురప్రముఖులు పలువురు హాజరైరి. (స్వ. వి.)

కర్నూలులో ఆహార సమస్య

ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక సౌకర్యములు

(స్వకీయ విలేఖరి)

జూలై 15:—కర్నూలు పట్టణములో హోల్ సేల్ కోఆపరేటివు స్టోర్సువారిచే జరుపబడుచున్న 11 డిపోలు గాక చిల్లర వర్తకులు అమ్ము 15 దుకాణములందుకూడ ప్రజలకు 0-8-0 కంటే యెక్కువ బియ్యము దొరుకుట కష్టమైపోయినది. యెక్కువ శరీర బలము కలవారు, వయస్సులోనున్నవారు మాత్రం జనులను త్రోసుకొనిపోయి బియ్యం తీసుకొని బయటపడెదరు. ముసలి, ముతక, యితరులకు మాత్రము దొరకుట లేదు.

కర్నూలులోనున్న ప్రభుత్వోద్యోగుల కుటుంబములకు మాత్రము ప్రతిఒకరికి నెలకు 12 పక్షుల ప్రకారం యిచ్చుటకు యేర్పాటు చేయబడినది. పట్టణములోనున్న 40,000 ప్రజలలో ఒక్క ప్రభుత్వసౌకర్యాలలో నున్నవారికి మాత్రం ప్రత్యేకముగా యేర్పాటు చేసి యితరులకు డిపోలదగ్గిర నచ్చి 0-8-0 బియ్యమునకు దినమంతయు పాడుచేసుకొనవలెనని చేసిన యేర్పాటుకు ప్రజలు తీవ్ర అసంతృప్తి తెలుపుచున్నారు.

ఈదినం కర్నూలు పట్టణములో కొన్ని లుగాని, సజ్జలుగాని లేవు. యిసుకగల కారులు మాత్రం సమృద్ధిగా దొరకుచున్నవి.

కడపలో రేషనింగు

రాబోవువారమునుండి అమలు

కడప, జూలై 14:—

కడపలో రేషనింగు ప్రవేశపెట్టవలెనని ప్రభుత్వమువారినుండి ఈ దినము జిల్లాకలెక్టరుగారికి ఉత్తరువువచ్చినది. కడపజిల్లా కలెక్టరుగారైన శ్రీ కే. బి. కృష్ణనాయరుగారు ఈ టవుములో 8 ధాన్యపు విక్రయశాలలు పెట్టవలెననియు, అందులో స్త్రీలకు పురుషులకు ప్రత్యేక గంటలు ఏర్పాటుచేయవలెననియు, రేషనింగు కార్డులు ఈ వారములోపల ప్రజలకు బట్వాడా చేయవలెననియు, పైవారమునుండి రేషనింగు ప్రారంభింపవలెననియు ఉత్తరువుచేసిరి.—

బియ్యముబట్వాడా వరిష్ఠులు

కడప సెంట్రలు కో ఆపరేటివు స్టోర్సువారు ఫిట్రికరి, మార్కిస్, ప్రీపేలు కోటా 500 టన్నుల బియ్యమునకు, జూన్ జూలై నెలల కోటా 400 టన్నుల బియ్యమునకు గాను రు 48000 ఇదివరకే చెల్లించియున్నారు. ఇప్పటికిమాత్రము వారికి 50 టన్నుల బియ్యము అనగా 607 సంచులబియ్యము మాత్రము లభించినది. వీరు కడపటవున్‌లో బియ్యము సప్లయిచేయుటకు 6 స్టోర్లు పెట్టవలెనని ప్రయత్నించి, అందులో రెండు ప్రవేశములలో స్టోర్లు ఏర్పాటుచేసియున్నప్రతిదినము ప్రజలకు చాలినంత బియ్యము రానందున ఒక డిపోలో రూపాయకు 4 పక్షుల ప్రకారము ఒక్కొక్కమనిషికి ఎనిమిది ఆణాలకు రాగులు మాత్రమే దేయుచూ ఇంకొకస్టోరులో బియ్యము ప్రజలకు బట్వాడాచేయుటకు ప్రారంభించలేదు.

కో ఆపరేటివు రిజిస్ట్రారుగారు కొన్ని నిబంధనములను తొలగించి ఈ జిల్లా సెంట్రలు స్టోర్సుకు రు 2 లక్షలవరకు అప్పు చేయుటకు వసతులు ఏర్పరచి 96 లక్షల రూపాయలు గ్రాయును కంట్రోలు ఆఫీసరుగారి వద్దనుండి ఇప్పియున్నారు. కాని ఈ జిల్లాలో యీయందు వివిధ కో ఆపరేటివ్ స్టోర్లకును కడప టవున్‌లో 6 ధాన్యపు కొట్లనుపెట్టి బియ్యము సప్లయిచేయుటకును జాతివంతి బియ్యము మాత్రము దిగుమతి కాలేదు.

600 సంచుల చొప్పున 80 టన్నుల పంజాబు గోధుమలు ఉన్నవి కాని వానిధరలు ఇంకా నిర్ణయము కానందువలనను, లయిసంసులు పొందిన ప్రయివేటు వర్తకులు వానిని తీసుకొనిపోనందువలను అవి సెంట్రలు స్టోర్సులోనే యున్నవి.

కడప టవున్‌లో తూగుశిల్ దారైన శ్రీ బి. రామకృష్ణారెడ్డిగారు నాలతంటాలుపడి 250 పుట్టలధాన్యము 130 టన్నుల బియ్యమును రేషనుచేసియున్నారు. ఈధాన్యము తాలూకా కచ్చేరివద్దనుంచి నాలేపజలకు ప్రతిదినము బట్వాడా చేయించుచున్నారు. ఈధాన్యము 20 దినములకుమాత్రము సరిపోవచ్చును. ఇంతలోపుగ పైవండి ధాన్యము దిగుమతి కానిచో ప్రజలు చాలకష్టపడవలసియుండును.

తెనాలిప్రాంతాలలో ధాన్యంబస్తాలకు సీళ్లు

తెనాలి, జూలై 15:—

తెనాలితాలూకా గ్రామములలో 10 వేల ధాన్యపుబస్తాల నిల్వను కొని అధికారులు సీళ్లు వేసిరి. యీ ధాన్య నుంతయు మద్రాసు ప్రాంతమునకు గ్రయిన్ పర్చేసింగ్ ఆఫీసరు (రెబ్బారు) అసిస్టంటు కలెక్టరు ఎస్. రామలింగయ్య సోదరిగారిని ఎసుమతి గావించుటకుగాను ధాన్యపు నిల్వలతయు కొని సీళ్లు వేయుచున్నారు.

తెనుకొండలో రేషనింగ్ ఏర్పాటులు

బియ్యముబస్తాలు సప్లై

తెనుకొండ, జూలై 17:—

ఈ యూరియందు, బియ్యము అమ్ముటకు, కో ఆపరేటివు స్టోర్సువారికిని మరి ఐదుగురు వర్తకులకును లైసెన్సులు యివ్వబడినవి. వీరు బియ్యపు బస్తాలను యీ డివిజన్ హిందూపురంనుండి యొక వలోలో సేలీటు వర్తకునివద్దనుండి తేవలయును. రైలుబండిలో తెచ్చుటకు ఉత్తర్వు యివ్వనందున, బండ్లలోనే తీసుకొని రావలయును. ఈవారమునందు సుమారు 800 బస్తాలబియ్యము (తాడేపల్లిగూడెం, విజయవాడ) తేబడినవి. గడచిన మంగళవారమునుండి బియ్యమునకు కొంత ఆందోళన తగ్గినది.

అసిస్టెంటు కలెక్టరుగారి ఉత్తరువు ననుసరించి మొన్నటినుండి తాలూకా ఆఫీసు నందు, మనిషికి 1 రూపాయి చొప్పున బియ్యము యివ్వబడుచున్నది. 1 వ రకం 3½ సేర్లు, 2 వ రకం 3¾ సేర్లు 3 వ రకం 3¾ మరియు 1/8 సేర్లు యిచ్చుచున్నారు. రాగులు, జొన్నలు మాత్రం యిప్పటివరకు రాలేదు.

రేషనింగు

ఈ యూరియందు, రాబోవు నెల 1 వ తేదీనుండి రేషనింగుపద్ధతి అమలుపరచుటకు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని తెలియుచున్నది. ప్రతియింటిలో ఉండు పెద్దవారు పిల్లల సంఖ్యల ప్రభుత్వమువారు కైకొనుచుండుట రేషనింగు కొరకే అని తలంపబడుచున్నది. (స్వ. వి.)

తాడిపర్తిలో ఆహారపదార్థముల తరుపు

తాడిపర్తి, జూలై 15:—

ఇప్పటికి మూడువారములుగ ఆహారపదార్థములు దొరకుట చాల కష్టమైనది. ఇదివరలో క్షామనివారణ కేంద్రములకు ప్రభుత్వాధికారులు తగినంతధాన్యము నిలువచేసి యుండినందున, పైటినుంచి వచ్చిన ధాన్యము ఇచటి ప్రజలకు దొరకుచుండినది. ప్రస్తుతము క్షామనివారణ కేంద్రములకు గూడ ధాన్యము చాలనందున పైటినుంచి వచ్చునవి వాటి వినియోగమునకై నిలువ యుంచబడుచున్నవి. అందువల్ల ఈగ్రామములో నుండు ప్రజల యిక్కట్లు వూహింప నలవిగాకయున్నవి.

పంజాబునుంచి రానున్న జొన్నలు, సద్దలు, యిదివరకు రాలేదు. తుదకు తాడేపల్లిగూడెము నుంచి రావలసిన బియ్యము కూడ పైత్యేవారు వాగన్లు యివ్వనంగున రాలేదు. మూడుదినములనుండి నీటలు తాలూకా ఆఫీసునకు ధాన్యమునకై వచ్చి కాచి, వ్యర్థులై వెనుతిరిగి పోవుచున్నారు. ఈనెల 4 వ తేదినుంచి రిజర్వుపోలీసువారు ఈ గ్రామమున ప్రజాశాంతిని కాపాడుటకొరకై వున్నారు.

రాజరాజనరేంద్ర ఆంధ్రభాషానిలయం

హనుమకొండలోవార్షికోత్సవం

హనుమకొండ, జూలై 15:—

కడచిన శుక్ర, శనివారాలలో శ్రీ చిదిరెళ్లి సుందరభద్రశర్మగారి అధ్యక్షతను, రాజరాజనరేంద్రాంధ్రభాషానిలయపు 89 వ వార్షికోత్సవము, సారస్వతసమ్మేళనము జయప్రదముగా జరిగెను. సుమారు వేయిమంది సభికులు విచ్చేసియుండిరి.

మొదటిరోజు సమావేశములో అధ్యక్షులు గ్రంథాలయముల ఆవశ్యకతను గురించి యుపన్యసించిరి. కార్యదర్శి, వార్షికనివేదిక వినిపించినవిదప రాత్రి 8 గంటలకు సమావేశము ముగిసెను.

రెండవరోజు, సారస్వత సమ్మేళనము ఉదయము 9 గంటలకు ప్రారంభమయ్యెను ఈ సమావేశమునకు విశ్వనాథ సత్యనారాయణ, తాళ్ళధర్మారావునాయుడుగారు ప్రత్యేకముగా ఆహ్వానింపబడియుండిరి. శ్రీ నాయుడుగారు రాజాలకున్నను, కవిసమ్రాట్టులు సభ నలంకరించి యుపన్యసించిరి.

సాయంకాలం సభలో అధ్యక్షులు, తమ ఉపన్యాసోపన్యాసమున ఆంధ్రభాషాప్రాశస్త్యమును గుర్తించి మాట్లాడుచు, ఈ భాషను ద్రవిడభాషకు సంబంధించినదికావనియు, సంస్కృతజన్యము మాత్రమే కాదనియు, సయుక్తికముగా స్పష్టపరచిరి. అధ్యాపకులకు, అతిథులకు, అభ్యాగతులకు, ఉపన్యాసకులకు, కవులకు, పండితులకు, కృతజ్ఞతలు, తెల్పివసిరిన రాత్రి సం 1 లకు సభ సమాప్తమయ్యెను. శాంతియుతమైన వాతావరణ ఎన్నికలు జరుగలేగు. (స్వ వి.)

శ్రీ శ్రీ నారుమంచి సీతారామయ్యగారు

తెనాలి, జూలై 15:—

సుప్రసిద్ధ సంగీతవిద్వాంసులును పెదపూరు గ్రామవాస్తవ్యులు శ్రీ నారుమంచి సీతారామయ్యగారు నిన్నటిరోజున తెనాలిలో మరణించిరి. (స్వ. వి)

సంతమావులూరు లైనుప్రమాదం

ఆంధ్రవాణిజ్య సంఘ ప్రకటన

మద్రాసు, జూలై 16:—

మదరాసులో ఆంధ్ర వాణిజ్యసంఘ కార్యదర్శి నరసారావుపేటవద్ద జరిగిన లైనుప్రమాదమును గురించి శాసనసభ్యులు ప్రభుత్వం రైల్వేబోర్డు కార్యదర్శికి నిన్న వ్రాసినవుత్తరం నకలును మాకు పంపారు. దానిలో యీలాగునున్నది.

నరసారావుపేటకు చేరువను రైలుప్రమాదం జరిగినస్థలంలో శవాలు పల్లిలే కలిగి దుర్గంధంవిస్తారంగా బయలు దేరిందనువార్తను వినడంవల్ల మా సంఘంవారికి అధికమైన ఆందోళన కలిగింది. తిరగబడిపోయిన రైలుపెట్టెల అడుగున శవాలే వైనా వుండి కుళ్లి పోతున్నాయేమో అనే సంశయం కూడా కలిగింది. 1934 లో క్వెట్టాలో భూకంపం కలిగింది. అది జరిగిన సిమ్మిటకొన్ని రోజులైనాక వకచోటను తవ్వగా పశువులుగా వున్న వక మనుష్యుడు కనపడ్డాడు. అతనిని బైటకుతీశారు. ఈ విషయమున్ను వీరోరు భూకంపం విషయమున్ను మాకు స్ఫురణకు వస్తున్నాయి. ఈ దుర్గంధం యెందుకు బయలుదేరిందో మీరు తెలుపవలెను. భూమిని తవ్వి శవాలను పైకితీయడం పని చాలా చురుకుగా జరుగుతూ వుందని అధికారులు చెంటనే వకప్రకటన చెయ్యవలెను. మొత్తం 22 మంది మాత్రమె చనిపోయారని ఎం, ఎస్. ఎం. రైల్వే ఏజెంటున్ను జనరలు మేనేజరున్ను మదరాసునుంచి ప్రకటించారు. గానియీ అంకెలు సరే అని పైకోరణంవల్ల మా సంఘంవారు నమ్మజాలకుండావున్నారు. వెంటనే సాకల్యమైన విచారణను జరుపవలెననికూడా మా సంఘంవారు కోరుచున్నారు.

ఇంజన్ డ్రైవరు అరెస్టు

గుంటూరు, జూలై 15:—

సంతమావులూరువద్ద 5 వ తేది జరిగిన రైలుప్రమాదము సందర్భములో ఆర్మేలు డ్రైవరు అరెస్టుకాబడి అతనిమీద వార్జీ పీటు దాఖలు చేశారని తెలియుచున్నది.

నిన్న గుంటూరు న్యాయవాదిసంఘము వారు సమావేశమై ఈరైలు ప్రమాదము విషయము ప్రభుత్వమువారు బహిరంగ విచారణ సలుపవలెనని తీర్మానించిరి. ఈ ఉదయము యీ విషయమును రాయలవారము వెళ్లి త్రియత ఉన్నితత్ గుంటూరు కలెక్టరుగారిని మాటిరి. అట్టి విచారణ అవసరమని తోచిన అది జరుపబడునని కలెక్టరుగారు చెప్పిరి.

గుంటూరులో స్త్రీలకళాశాల

జూలై 16:— ఈ సంవత్సరము గుంటూరునందు స్త్రీల కళాశాల స్థాపించుటకు కొన్ని యిబ్బందు లుండుటచే, పురపాలకసంఘమువారు తప్పక రాబోవుసంవత్సరము స్థాపించెదరని తెలియుచున్నది. ఈ సంవత్సరములోగా అన్ని యేర్పాట్లు పురపాలకసంఘముచే చేయబడును. (స్వ. వి)

కడప మసీదు తగవు

మహమ్మదీయుల అపీలు త్రోసివేయబడినది

కడప, జూలై 15:—

ఇదివరకు 1941 సంవత్సరములో నవంబరునెలలో హిందువుల పరముగా కడప జిల్లా మునసబ్ గారు ఇచ్చియుండిన డిక్రీపై బి. అబ్దుల్ రజాక్ మరి 5 గురు మహమ్మదీయులు చేసిన అపీలును ఖర్చులతో కూడ కడప సబ్ జడ్జిగారు త్రోసివైచుచు తీర్పు చెప్పిరి.

కడపమున్సబుగారు 1941 సం॥ నవంబరునెలలో హిందువుల పక్షమున వారులుగా శ్రీ కె. వాదాయణ స్వామిగారు గాఖలీ చేసిన కేసులో హిందువులు అన్ని సమయములలోను, అన్ని గంటలలోను, వాయిద్యములతో కూడిన ఉత్సవములను బందే హుసేన్ ఖాన్ మసీదుకు దగ్గరగాగాని, లేక ఎగుటకాని అపుదలచేయకుండా వుత్సవములను వాయిద్యములతో తీసుకొనిపోవుటకు హక్కుకలదనియు, అయితే హిందువులు వారి హక్కును అమలుపరచుకొను సందర్భములో గారు మేజస్ట్రేటులకు, పోలీసువారికి క్రిమి॥ పో॥ కోడు క్రిందట అధికారములకు లోబడి ప్రవర్తింపవలెననియు, మహమ్మదీయులు సంఘముగా చేరి— మసీదులో సంఘప్రార్థనలు పలు పునః పునః మాత్రమే మసీదుకు 50 గజముల దూరములో ఉత్సవములను వాయిద్యములతో తీసుకొనిపోవలెనని డిక్రీయిచ్చిరి.

ఈ డిక్రీపై మహమ్మదీయులు అపీలు చేయగా సబ్ జడ్జిగారు ఖర్చులతో కూడ అపీలును కొట్టివేసిరి. (స్వ. వి.)

తెనాలి రైల్వే కేసులో శిక్ష

తెనాలి, జూలై 15:—

తెనాలి రైల్వేకేసులో నుండుదెబ్బలు తిని జనరల్ హాస్పిటలులో చికిత్సపొంది బ్రతికిన బొమ్మసాని వెంకయ్య అను పానికి స్మెల్ మేజిస్ట్రేటుగారు తెనాలిజిల్లాలో 1 సంవత్సరం కఠినశిక్ష విధించిరి. (స్వ. వి.)

గుడ్డి తుంపులు

గుడ్డి తుంపులకు మీరు ఆర్డరు యిచ్చేముందు, పూర్తి వివరాలుగల మూడరలు తెలుసుకొనండి. సరసమైన ధరలు నాణ్యమైన సరకు.

VERMA BROTHERS, Prospect Chambers, Hornby Road, Fort, Bombay.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి.

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకుడీరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

అద్భుత వ్యక్తి

ఇప్పుడు మద్రాసులో వున్నాడు.



సిద్ధాసనస్థ।

ప్రొఫెసర్ శంకూర్

జగమెరిగిన ఆధ్యాత్మికుడు, జ్యోతిష్కుడు, రాజవైద్యుడు

మీ శారీరక, మానసిక బాధలను గురించి వారితో సంప్రదించండి. ఆయన మీ కళ్లముందరే భూతాలతో మాట్లాడుచూ, మీ ప్రశ్నలకు ఉత్తరం యిస్తూ దిగ్భ్రమ కలిగిస్తాడు. ఆయన, దుష్టగ్రహాలను పారద్రోలి, దీర్ఘకాలంగా నున్నటువంటి నరాల బలహీనత, మలిన రక్తం, మూర్ఛలు, అతిమూత్రం, పక్షవాతం మొదలైన రోగాలను తన ఆధ్యాత్మిక శక్తిచేతను, యోగచికిత్సలతోను నిర్మూలించును. మతి చాంచల్యము, మత్తు మొదలైన మానసిక వ్యాధులకు అద్భుతంగా నయం చేయును. రోగి దూరాన యున్నప్పటికి చికిత్సచేయుదురు.

మూడు ప్రశ్నలకు రు. 4/-

ఉదయం గం. 8 ల నుంచి గం. 12 లవరకు.

మధ్యాహ్నం గం. 4 నుంచి గం. 6 లవరకు.

సరా:-తన అగోచరమైన 1,000 శీతాలతో వేలకొలది మైళ్ల దూరములో నున్నదానిని చూచి చెప్పగలరు.

30, వరాంటురోడ్డు,

(ఇంపీరియల్ బ్యాంకు ప్రక్కన)

మద్రాసు, ఇండియా.



20-7-43 వ తేదీన విడుదల

ఎం. కె. త్యాగరాజ భాగవతార్,
ఎన్. ఎస్. కృష్ణన్, టి. ఎ. మధురం
నటించిన

"శివకవి"

(అరవము)

రాజమహేంద్రవరం — అమృత టాకీస్‌లో

డిస్ట్రిబ్యూటర్లు:—సరస్వతి టాకీస్, బెజవాడ.

అనుభవహోమోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరము బొమ్మగుళికలు. స్వల్పస్థిరలు. రు 0-1-3 మందులో 100 మంది రోగులకు బొమ్మగుళికయివ్వవచ్చును. ఇయ్యబడు హోమోపతివైద్యకళాశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 3/-కొలదిప్రతులుమాత్ర మిగలవు.

N. B. వచ్చేనెలనుండి పుస్తకము వెల హెచ్చింపబడును.

హోమోపతి మెడికల్ హాల్, కింతాడలోబజారుబొన్సు, విశాఖపట్నంజిల్లా.

జమ్మి వెంకటరమణయ్య అండు సన్స్—పైలాపురము, మద్రాసు.

వెబ్ అడ్రసు:-కుంభకోణం. (యస్. వి. రైల్వే)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లక్నో, తిరుచినాపల్లి, సెంగుట్టాపురం, విజయనగరం.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

తిరుత్తనిలో ఆడికృత్తిక

యుద్ధపరిస్థితులవలనను, రైళ్లరాకపోకలు తగ్గించుటవలనను, అడికృత్తిక మహోత్సవమునకు తిరుత్తనికి వెళ్లు యాత్రికులకు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే వారు ప్రత్యేక వసతులుగాని, ఛార్జీలలో తగ్గింపులుగాని చేయజాలరు.

కాబట్టి ప్రజలకు యిందుమూలముగా తెలియజేయడ మేమనగా, మామూలుగా నడుచు రైళ్లలోని స్థలమునకు సరిపోవు టిక్కెట్లను జారీ చేసినవెంటనే బుక్కింగు నిలిపివేయబడును. గాన యీ ఉత్సవానికి తిరుత్తనికి ప్రయాణమును మానుకొనవలసినదని మీ మంచికొరకే తెలియజేయడమైనది.

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాలో" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాలో" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకొండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

శ్రీ పుచ్చల భ్రమరదాసుగారి హరికథా కాలక్షేపము

కొమ్మపురి శ్రీ ఆంధ్రవిజ్ఞానసమితి యాజమాన్యమున 11-7-43 శనివారమున శుభంతల విలాసము 13 కొంకాయ్యగోడ్డు భవనమునందు రాజమండ్రి నాస్తిక్యులు గండపెండేర బిరుదాంకితులగు శ్రీయుత పుచ్చల భ్రమరదాసుగారు "గుడ్డికి కళ్యాణము" అను నృత్యగానములతో హరికథా కాలక్షేపము సాగించిరి. శ్రీ రంగమ్మలక్ష్మి పక్కవాద్యగానము రావులాపు రాగమంగారు ఆర్మోనియము జాగా రాజారావు ప్రభృతులు మృదంగ తబలా వాయించిరి. శ్రీ భ్రమరదాసుగారి అభిమానులు శ్రీ అయ్యగారి శ్రీరామమూర్తి గారు అధ్యక్షులు శ్రీ కొమ్మిశెట్టి సత్యనారాయణగారు,